
ప్రజా జ్యోతి ఖమ్మం



## తాండ్ర వినోద్ రావు ప్రచారం కోసం కాకతీయ వంశ రాజు రాక

- కూసుమంచి గణపేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఖమ్మం జిల్లా అభివృద్ధికి మోడీతో స్వయంగా నేనే మాట్లాడతా కాకతీయ రాజు కమల్ చంద్ర భంజ్ దేవ్
- అక్కడ మోడీ ఇక్కడ వినోద్ రావు విజయంతో ఖమ్మం అభివృద్ధి

5 లో

# దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం:భట్టి

## బీజేపీ,బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు

- కేంద్రంలో బీజేపీ వస్తే రిజర్వేషన్లు రద్దు
- బోనకల్ రోడ్ షోలో మంత్రి పొంగులేటి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు: ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి



**బోనకల్ ,మే06, ప్రజాజ్యోతి:** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బోనకల్ మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్,బీజేపీ ప్రభుత్వలాపై నిప్పులుచెరిగారు.రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్,కమ్యూనిస్టుల మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ ఉండేది.ఇవాళ కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి పార్లమెంటు ఎన్నికల్లో నిలబడ్డారు.ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో ఇంకో పార్టీ అభ్యర్థి ఓట్లు అడిగేందుకు స్థాన ఉందా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. కాంగ్రెస్ సిపిఎం సిపిఐ తో పాటు కూటమికి తెలుగు తమ్ముళ్లు సైతం మద్దతు ఇస్తున్నారని వివరించారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ ఒక్క సీటు గెలిచే పరిస్థితి లేదు. ఇవాళ ఏం చూసుకొని ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నాడు, ఒక సీటు గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి కేంద్రంలో మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతయింది.కారు గ్యారేజ్ కి వెళ్ళింది. స్టీరింగ్ ఒకరు టైర్లు ఒకరు ఊడ తీసుకొని వెళ్ళిపోయారు, ఇక ఈ రాష్ట్రంలో కారు గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదన్నారు.గతంలో కాంగ్రెస్ హయాంలోని ప్రభుత్వాలు ఏ విధంగా అభివృద్ధి చేశాయో భవిష్యత్తులోనూ అదే విధంగా అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఎక్కడో గేట్లు ఎత్తితే కృష్ణమ్మ ఖమ్మం జిల్లా భూములను

మిగతా 2లో



## నాప్రాణం ఉన్నంత వరకూ మీతోనే నేను.

- నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజలదే.
- ప్రజలకే నాజీవితం అంకితం.
- ముదిగొండ పార్లమెంట్ ఎన్నికల కార్నర్ రోడ్ షో సభలో ఖమ్మం పార్లమెంటరీ బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు.
- అజాత శత్రువు నామ-ఎమ్మెల్సీ తాతా మధు.

మిగతా 2లో

**ముదిగొండ మే 06(ప్రజా జ్యోతి) :** నాప్రాణం ఉన్నంతవరకు ప్రజలతోనే ఉంటానని,నాజీవితం ప్రజలకు అంకితం చేస్తానని నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు.పార్లమెంటరీ ఎన్నికల ప్రచార రోడ్డు షోను ముదిగొండలో సోమవారం నిర్వహించారు.ఈసందర్భంగా జరిగిన సభలో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలే దిశ

## పాన్ కడతా.. వ్యూహాలను తిప్పి కొడతా



**ఖమ్మం మే 6 ప్రజా జ్యోతి:** తమలపాకు చేతపట్టి.. చక్కగా చివరలు కత్తిరించి.. సున్నం పూసి.. వక్కలు వేసి ఆహా.. కిల్లీ మస్త్ అనేట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ పాన్ షాప్ లో ఇలా అబ్బుర పరిచారు. సోమవారం రాత్రి నగరంలోని తుమ్మల గడ్డ సెంటర్ లో మైనారిటీల సమ్మేళనానికి వస్తూ.. రోడ్డు వెంట ఉన్న మదీనా పాన్ షాప్ నకు వెళ్లారు. భాయ్.. ఎలా ఉన్నారు అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ.. కౌంటర్ టేబుల్ వద్ద తమలపాకు తీసుకొని స్వయంగా ఓ పాన్ కట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. పాన్ షాప్ కు వచ్చిన ఓ వ్యక్తి అన్నా మీకు పాన్ కట్టడం కూడా వచ్చా అని అడగగా పాన్ కట్టడం వచ్చు వ్యూహాలను తిప్పి కొట్టడం కూడా వచ్చు అని చమత్కారంగా నవ్వుతూ సమాధానం ఇచ్చారు. సంక్షేమ పాలనకు అడ్డు వచ్చే విపక్షాల వారిని నిలువరిద్దామని సందేశం ఇచ్చారు. మంత్రి వెంట మైనారిటీ నాయకులు ఎండీ. ముస్తఫా, మియా భాయ్ తదితరులు ఉన్నారు.

# నాప్రాణం ఉన్నంత వరకూ మీతోనే నేను.

(మొదటిపేజీ తరువాయి)

నిర్దేశకులని వారి ఆశీస్సులు,ప్రజల దీవెనలతో పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మంలో అద్భుత విజయంతో చరిత్ర తిరగ రాయబో తున్నామన్నారు. సమాజమే దేవాలయమని, ప్రజలే దేవుళ్ళని వారి సేవలో 25 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నానన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించి,పని చేస్తూ అండగా ఉంటున్నానని నామ పేర్కొన్నారు.తన గొంతులో ఊపిరి ఉన్నంత వరకు ఖమ్మం జిల్లా ప్రజలతోనే మమేకమై ఉంటానని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏకష్ట మొచ్చినా కడుపులో పెట్టుకుని చూసుకుంటానని అలాగే ,తనను కూడా కాపాడుకోవాలని నామ కోరారు.జిల్లా రైతు బిడ్డనని, కష్టమొస్తే అండగా నిలుస్తానన్నారు.రెండు దఫాలుగా పార్లమెంట్‌కు వెళ్లి, తెలంగాణ, జిల్లా ప్రయోజనాలు కోసం కేంద్రంతో కొట్లాడానని చెప్పారు .రైతులకు అండగా ఉండి కేంద్రం ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలతో పోరాడి,తిప్పి కొట్టానన్నారు.తాను ఎక్కడున్నా తన జిల్లా ప్రజల కోసమే తన ప్రాణం తాపత్రయ పడుతుందని తెలిపారు.నిత్యం ప్రజలతో ఉంటున్న తనను మంచి మెజార్టీతో గెలిపించి, మూడోసారి పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వస్తున్న కాంగ్రెస్ పార్టీ వారిని, ప్రజలు హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న ప్రభుత్వాన్ని నిలదీయాలని నామ ప్రజలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల హయాంలో



ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించామని నామ చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మచ్చలేని నీతిమంతుడు నామ నాగేశ్వరరావు జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. అజాత శత్రువు నామని,ఆయన్ని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలన్నారు.తొలిత రోడ్డు షో నిర్వహించిన నామకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు కుంకుమ తిలకం దిద్ది హారతి పళ్లెంపట్టి ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు పసుపులేటి దుర్గవెంకట్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిచ్చాల తిరుమలరావు,బొమ్మెర రామ్మూర్తి, మీగడ శ్రీనివాసయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, నాయకులు ఎర్ర వెంకన్న,పి శ్రీనివాస్,తోట ధర్మారావు,పాము సిల్వరాజు, మాలోజి గోవిందు, బంక మల్లయ్య,కార్యకర్తలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వడగళ్ల వానతో ఉపశమనం



**ప్రజా జ్యోతి,ఏన్కూరు:** మండలంలో సోమవారం సాయంత్రం వడగళ్ల వాన కురిసింది. సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో గాలి వానతో పాటు వడగండ్లు పడ్డాయి. నెల రోజులుగా ఎండ వేడితో ఉక్కిరి బిక్కిరికి గురైన ప్రజలు సోమవారం కురిసిన వానతో కొంత ఉపశమనం పొందారు. గాలివాన కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

# దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం:భట్టి

(మొదటిపేజీ తరువాయి)

తడుపుతుంది అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారానే ఇది సాధ్యమైంది అన్నారు. ఖమ్మం జిల్లా భూములు సస్యశ్యామలం చేసేందుకు మన ప్రియతమ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 1400 కోట్లతో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు చేపడితే, బీఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో 25 వేల కోట్లకు అంచనాలు పెంచారు. ఇప్పటివరకు ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసి చుక్క నీరు అందించని దుర్మార్గులు బీఆర్ఎస్ పాలకులు అని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని ఇందిరమ్మ ఆధ్వర్యంలో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు పూర్తిచేసి ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతామన్నారు. ధనిక రాష్ట్రాన్ని పదేళ్లు బిఆర్ఎస్ పాలకుల చేతిలో పెడితే ఏ ఒక్క నెల మొదటి వారంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేకపోయారు. అదే ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల నుంచి ప్రతి నెల మొదటి తేదీనే ఉద్యోగుల ట్యాంక్ ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు, హాస్టళ్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని 69 లక్షల మంది రైతులకు గాను ఇప్పటివరకు 65 లక్షల మందికి రైతుబంధు నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. ఈరోజు కూడా జమ అయ్యాయి. మీరు రైతుబంధు మొదలుపెట్టి తొమ్మిది నెలలపాటు వేశారు, మేం ఐదు నెలల లోపే పూర్తి చేస్తుంటే కాంగ్రెస్ వాళ్లు రైతుబంధు వేయలేదని బీఆర్ఎస్ నేతలు కాకుల్లా అరుస్తున్నారు అని విమర్శించారు. అబద్దాల పునాదులపై పుట్టిన బిఆర్ఎస్ ఇంకా అబద్ధాలు మాట్లాడుతోంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు బండకేసి బాదిన బుద్ధి రాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడుతున్నారు. ఇది ప్రజల ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పైసా వృథా పోనివ్వకుండా రాష్ట్రంలోని ప్రజలకు పంచుతాము. అందుకే ఆరు గ్యారెంటీలు ప్రకటించాం వాటిని అమలు చేస్తున్నాం అన్నారు. కెసిఆర్ సారు చేసే దోపిడీలు ఆపితే సంక్షేమ పథకాలు అమలు చేస్తాం అని ఎన్నికల ముందు చెప్పాం, అన్నట్టే మీరు గెలిపించారు. అధికారం చేపట్టిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు రవాణా, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు



అమలు చేస్తున్నామన్నారు.ఈ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఎన్నికల ముందు భద్రాచలంలోని సీతారామస్వామి దేవాలయంలో పూజలు చేసి పినపాకలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశాం.ఈలోపు ఎన్నికల కోడ్ వచ్చింది. 5 లక్షల వ్యయంతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు మొదటి దశలో చేపట్టనున్నాం. ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆరు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించనున్నాం. ఎన్నికల కోడ్ ముగిగానే ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాన్ని చేపడతారన్నారు.పదేళ్లుగా దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు.మతాలు,కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు.రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ అద్భుత పాలన ప్రజలకు అందిస్తుందని, టిఆర్ఎస్ బిజెపితో కలసి దేశాన్ని సర్వనాశనం చేసేందుకు ముందుకు వస్తున్నాయని ప్రజల అప్రమత్తంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో తనని కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేసెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐదేళ్లు మీ అందరికీ సేవ చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, టీపీసీసీ నేత జెట్టి కుసుమ కుమార్, సీపీఐ నాయకులు భాగం హేమంత రావు, సీనియర్ నాయకులు కోట రాంబాబు,పొన్నం వెంకటేశ్వర రావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్, సీపీఎం సీపీఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత ఉపాధి కోసం బిజెపికి ఓటేయ్యాలి

## భారతీ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ మదన్ లాల్, జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్

**ఖమ్మం, మే 6 ప్రజా జ్యోతి:** అభివృద్ధి ఊధి కోసం యువత బిజెపికి ఓటేయాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ మదన్ లాల్, జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్ లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఎంపీగా గెలిచి యువతకు నామాలు పెట్టడం తప్ప నామా చేసింది శూన్యం అన్నారు. 11 రాష్ట్రాల్లో వ్యాపారాలు పారిశ్రామిక వేత్త అయిన నామా నాగేశ్వరరావు యువతకి చేసింది ఏమీ లేదన్నారు. జిల్లాలో అనేకమంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉండగా ముగ్గురు మంత్రులు నాకు కావాలి, నాకు కావాలని కొట్లాడుతుంటే బెంగళూరులో వ్యాపారం చేసే వ్యక్తిని తీసుకొచ్చి, కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. వారి వ్యాపారాలు చేసుకోవడానికి, ఆస్తులు పెంచుకోవడానికి తప్ప సేవ చేయడానికి రాలేదని యువత గమనించాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి 100 రోజుల్లో అభివృద్ధి చేస్తామని, పింఛన్ 4వేలకు పెంచుతామని, మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సౌమ్యుడు, యువత ఉపాధి కోసం, ఖమ్మం జిల్లాను అభివృద్ధి పరిచేందుకు వచ్చిన అభ్యర్థిగా గుర్తించి, మోడీ ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసేందుకు బిజెపికి ఓటేసి తాండ్ర ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి భానోత్ పృథ్వి రాథోడ్, రుద్రగాని మాధవ్ గౌడ్, గుగులోతు హుస్సేన్ నాయక్, బట్టు రాహుల్ నాయక్, ఎలిసెట్టి మణికంఠం, మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# యంగల ఆనందరావును పరామర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**బోనకల్,మే 06,ప్రజా జ్యోతి:** మండలంలోని కలకోట గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తండ్రి యంగల సామేలు అదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, విద్యుత్శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కలకోట గ్రామంలోని ఆనందరావు స్వగృహానికి వెళ్లి సామేలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట ఆనందరావును పరామర్శించిన వారిలో టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రాంకోటేశ్వరరావు, యంగల అమరయ్య తదితరులున్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజా జ్యోతి:** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో అన్ని జాగ్రత్తగా తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి సోమవారం పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. ఖమ్మం జిల్లాలో పోలింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాలు, మైక్రో పరిశీలకులు, పోలీస్, సెక్టార్ అధికారులు, ఎన్నికల విధుల్లో ఉన్న ఇతర అధికారులు, సిబ్బంది, ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కాగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు శుక్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ లక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు కాంగ్రెస్ ను గెలిపించండి:సిపిఐ నేత బాగం

## సిపిఐ కార్యాలయంకు వెళ్లి మద్దతు కోరిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం



**ఖమ్మం మే 6 ప్రజా జ్యోతి:** సెక్యులరిజం, ప్రజాస్వామ్య పరిరక్షణకు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేసిందని మరోమారు గెలిస్తే మరింత ప్రమాదమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం ఖమ్మంలోని సిపిఐ కార్యాలయంకు వెళ్లి ఆ పార్టీ నాయకులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలన ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నించింది తప్ప దేశాన్ని అభివృద్ధి చేసింది లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేళ్లునుముకుని తద్వారా చైతన్యవంతమైన తెలంగాణ సమాజాన్ని కలుషితం చేయాలని భావిస్తుందని హేమంతరావు ఆరోపించారు. పోరాటాలకు నెలవైన ఖమ్మం జిల్లాలో వామపక్షాల – మద్దతుతో కాంగ్రెస్ గెలుపు ఖరారైందని కానీ అత్యధిక మెజార్టీని ఇచ్చి కమ్యూనిస్టుల సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు.

**ఐదేండ్లు అవగాహనతో పనిచేద్దాం: రామసహాయం**

కమ్యూనిస్టులతో నా స్నేహం ఐదేండ్లు కొనసాగుతుందని ఈ బంధాన్ని నిరంతరం కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి తోడ్పాడదామని పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి కోరారు. తాను స్థానికుడినని ఖమ్మం జిల్లా ప్రజల సమస్యలు తనకు తెలుసునని ఎంపిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బిజెపి అభ్యర్థి అభివృద్ధి లేదంటున్నారని కానీ బిజెపి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. బిజెపి గెలిస్తే ప్రమాదం తెచ్చిపెట్టుకున్నట్లు అవు తుంది తప్ప అభివృద్ధి జరగదన్నారు. ఇక బిఆర్ఎస్, బిజెపి ఒకటేనని రాష్ట్రంలో బిఆర్ఎస్కు ఇక స్థానం లేదని ఆయన తెలిపారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ –సలాం, కాంగ్రెస్ నాయకులు స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్రెడ్డి పాల్గొన్నారు.



# పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో వంద కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

- నాచేపల్లి, కట్టు కాచారం, రాజేశ్వరపురం గ్రామాల నుంచి హస్తం గూటికి.. - నేలకొండపల్లి బీఆర్ఎస్ కు ఎదురుగాలి

**నేలకొండపల్లి మే 6 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండలంలో బీఆర్ఎస్ కు వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీ విధానాలు, నాయకత్వం తీరు నచ్చక పలు గ్రామాల నుంచి నాయకులు, కార్య కర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. సోమవారం రాజేశ్వరపురం నుంచి దండా పుల్లయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, నాచేపల్లి నుంచి బోయపాటి రాంబాబు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, కట్టు కాచారం నుంచి పలు కుటుంబాల వారు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొం గులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పాలన నచ్చి.. స్వచ్ఛందంగా అనేకమంది తరలి వస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ లో చేరిన



వారిలో.. : మాజీ సొసైటీ చైర్మన్ పచ్చ తిరుపతయ్య, డైరెక్టర్ మందడి వెంకట రామారావు, మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, బాధ్యులు దొండ కొండలు, నాయకులు తీగలపల్లి వెంకటేశ్వర్లు, నం సింహారావు, సైదా బాబు, గోగుల శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో.. రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజా జ్యోతి:** అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో అగ్ని ప్రమాదాల నియంత్రణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగు చున్నట్లు, అవగాహన తో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వీటిని నివారించవచ్చని ఆయన అన్నారు. జిల్లాలో ఏ మండలం, ఏ ఏ గ్రామాల నుండి అగ్ని ప్రమాదాలకు సంబంధించి కాల్స్ వస్తున్నది పరిశీలించి, ఆయా గ్రామాల్లో పెద్దఎత్తున అవగాహన కార్య క్రమాలు ఏర్పాటుచేయాలన్నారు. గడ్డివాములు ఇండ్ల వద్ద ఉంచకుండా, పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చకుండా అవగాహన తేవాలన్నారు. రైతువేదికల్లో అగ్ని ప్రమాదాల నియంత్రణ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పిడుగుల వల్ల ఏటా మరణాలు సంభవిస్తున్నాయని, పిడుగుల పట్ల జాగ్రత్తలు, చేయాల్సిన, చేయకూడని పనులపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. అడవుల దగ్గర్లో ఉన్న పంట పొలాల్లో వ్యర్థాల కాల్చివేతతో, బీడీ, సిగరెట్ కాల్చడం, వంటలు చేయడం వల్ల అడవుల్లో మంటలు వ్యాపించి నష్టం వాటిల్లు తుందని ఆయన అన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు విచారణ చేసి, బాధ్యులపై కేసులు నమోదుచేసి, నష్టం రాబట్టడం, క్రిమినల్ కేసులు నమోదుచేయడం చేయాలన్నారు. ఈ సమా వేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి రేమాండ్ బాబు, అగ్నిమాపక అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగే రోడ్ షోలో పాల్గొం టారన్నారు. అనంతరం రాత్రి 8గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్ లో జరిగే పుర ప్రముఖుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకటేష్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వెంకటేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజా జ్యోతి:** జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో, ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధాన్య కొనుగోలుకు 236 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 78 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిపినట్లు, ఇప్పటికి 11317.720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. ఎక్కడ, ఏ కేంద్రంలోనూ ధాన్యం నిల్వ ఉండకూడదని, ఎప్పటికప్పుడు రవాణా చేయాలని ఆయన అన్నారు. అకాల వర్షాల పట్ల అన్ని జాగ్రత్తలు చేపటా లన్నారు. ధాన్యం ఎక్కువగా వచ్చే కేంద్రాలకు ఎక్కువ లారీలు పంపాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంత ధాన్యం ఉన్నది, కేంద్ర పరిధిలోని గ్రామాల్లో ఎంత మేర ధాన్యం ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు. 1840 ట్యాబ్ నమోదులు చేసినట్లు తెలిపారు. పెండింగ్ ట్యాబ్ నమోదులు వెంటనే పూర్తిచేయాలన్నారు. రైస్ మిల్లుల తనిఖీలు చేపట్టి, సిఎంఆర్ ఎంత, ఇతరాలు ఎంతమేర ఉన్నవి చూడాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, ధాన్య కొనుగోళ్లను పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ దశలోనూ ఆలస్యం చేయకూడదని, కొన్న ధాన్యాన్ని నమోదులు పూర్తి చేసి, వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. ఓపిఎంఎస్ నమోదులు త్వరితగతిన పూర్తిచేసి, రైతులకు ధాన్యం డబ్బులు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో ఇదే సమయంలో ఎంతమేర సేకరించింది, ఇప్పుడు ఎంత సేకరించింది పరిశీలన చేసి, తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అదనపు డిఆర్డీవో శిరీష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మానికి విక్టరీ వెంకటేష్ రాక...!




**ఖమ్మం మే 6 ప్రజాజ్యోతి:**. సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఈ నెల 7వ తేదీన మంగళ వారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించ నున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రామసహాయం రఘు రాం రెడ్డి కి వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం ప్రచారం చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగే రోడ్ షోలో పాల్గొంటారన్నారు. అనంతరం రాత్రి 8గంట లకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్ లో జరిగే పుర ప్రముఖుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, వెంకటేష్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వెంకటేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# ఎన్నికలలో డబ్బు మద్యం ప్రలోభాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజాజ్యోతి:** ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం రిటర్నింగ్ అధికారి, సత్తు పల్లి మండలం బి. గంగారం గ్రామంలో మేడిశెట్టివారిపాలెం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ చేశారు. వాహన తనిఖీ రిజిస్టరు పరిశీలించారు. ఏ రకాల వాహ నాలు తనిఖీ చేస్తున్నది, ఇంతవరకు చెక్ పోస్ట్ తనిఖీల్లో పట్టు కున్న నగదు, మద్యం, ఇతర వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వ వాహనాలు, రాజకీయ పార్టీల వాహనాలు తదితర అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని, సీజర్లపై దృష్టి పెట్టాలని అన్నారు.





## రైతులకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయండి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజా జ్యోతి:** ఖమ్మం BRS పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వర రావు గెలుపును కాంక్షిస్తూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రఘునాదపాలెం మండలం లోని బుడిదంపాడు వద్ద కరువు పని కూలీలకు కలిసి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందే తప్ప దాన్ని ఆచరణ సాధ్యం చేయట్లేదన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా రైతులు బ్యాంక్ లో రూ. రెండు లక్షలు రుణం తీసుకుని ఉంటే రైతుల పరిస్థితి ఏమ య్యేది...అందుకే రైతులకి న్యాయం జరగాలంటే ఈ నెల 13 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి నామా నాగేశ్వరరావుని అత్యదిక మెజరిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ మద్దినేని వెంకట్ రమణ,మండల అద్య క్షుడు వీరు నాయక్, మాజి సర్పంచ్లు ఎంపీటీసీలు, నాయకులు హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకట అప్పరావు, మోహన్ రావు, నరేష్, శంకర్, లక్ష్మన్ నాయక్,శ్రీనివాస రావు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్న నామ తనయులు

- ప్రజల మనిషి నామ
- అభివృద్ధి ప్రదాతకే మా ఓటు : ఓటర్లు
- నామ గళం టీవీలో చూశాం..

**ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజా జ్యోతి:** ఖమ్మం వీడియోస్ కాలనీ, గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కుమారులు నామ పృధ్వి తేజ, నామ భవ్య తేజ, నామ సాయిరాం ఎన్నికల ప్రచారం ఎప్పుడూ ప్రజల కోసం పరితపించే నాయకుడు నామ నాగేశ్వరరావు అని, ఆయన గెలిస్తేనే ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కుమారులు నామ పృధ్వి తేజ, నామ భవ్య తేజ , నామ సాయిరాం పేర్కొన్నారు. నామ విజయాన్ని కాంక్షిస్తూ వారు సోమవారం ఖమ్మంలోని వీడియోస్ కాలనీ , గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి నామ గురించి వివరించి ఓట్లు అభ్యర్థించగా ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఖచ్చితంగా అభివృద్ధి ప్రదాత నామకే ఓటు వేస్తామని ఓటర్లు చెప్పడం విశేషం. నామ ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ధారాళంగా మాట్లాడం టీవీలో చూశామని, ఆయన పనితనం గురించి మాకు బాగా తెలుసని చెప్పారు. నామకే మా ఓటు వేస్తా మని ఓటర్లు చెప్పడం గమనార్హం.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వలరాజు, జిల్లా మైనార్టీ నాయకులు తాజుద్దీన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజా జ్యోతి:** ఇవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం రిటర్నింగ్ అధికారి, సత్తుపల్లి జ్యోతి నిలయం హైస్కూల్ లో చేపడుతున్న సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఈవియం యంత్రాల, వివిపాట్ల కమీషనింగ్ ప్రక్రియను, మాక్ పోల్ ను పరిశీలించారు. సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు చెందిన 294 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బ్యాలెట్ యూనిట్ లు, కంట్రోల్ యూనిట్ లు, వివిప్యాట్ ల కమీషనింగ్ చేపడున్నట్లు ఆయన తెలిపారు. బ్యాలెట్ యూనిట్ల పొందికలో జాగ్రత్తలు వహించాలని, సంబంధిత సీలింగులు చేయాలని ఆయన అన్నారు. అనంతరం సత్తుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం, మండల సమాఖ్య ఉపాధిహామీ భవనం లలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి నిర్వహిస్తున్న రిజిస్టర్లు పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ చేపడుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు ఎంతమంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించింది అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా



పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను రిటర్నింగ్ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, ఏసీపీ ఏ. రఘు, కల్లూరు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసరావు, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## తాండ్ర వినోద్ రావు ప్రచారం కోసం కాకతీయ వంశ రాజు రాక

**కూసుమంచి మే 6 ప్రజా జ్యోతి :** ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తరఫున ప్రచారంలో పాల్గొనేందుకు మాజీ మంత్రి, కాకతీయ సామ్రాజ్య వారసుడు, బస్తర్ రాజు కమల్ చంద్ర భంజ్ దేవ్ కాకతీయ సోమవారం నాడు వచ్చారు. ఛత్తీస్ గఢ్ నుంచి విమానంలో హైదరాబాద్ వచ్చిన ఆయన నేరుగా పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని కూసుమంచిలో 12వ శతాబ్దిలో కాక తీయులు నిర్మించిన శ్రీ.శ్రీ శ్రీ గణపేశ్వర ఆలయాన్ని సంద ర్శించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పూర్వీకులు గణపతి దేవుడు కాలంలో నిర్మాణం జరిగి ప్రస్తుతం పున రుద్ధరణ అవసరమైన ఆలయాన్ని ప్రత్యేక శ్రద్ధతో పరిశీ లించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ – తన పూర్వీకులు నిర్మించిన ఆలయంలో ప్రార్థనలు జరపడం హృద యానందం కలిగించిందన్నారు. ఆలయ అర్చకుడు కోరిన ప్రకారం తాను ఆలయం విషయంలో శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ పునరుద్ధరణ గురించి సత్వరమే ప్రధాన మంత్రి మోడీ దృష్టికి తీసుకు వస్తానన్నారు. తన ఆత్మీయ మిత్రుడు, విద్యావంతుడు, సౌమ్యుడు, సేవా రంగంలో విశేష అనుభవం ఉన్న తాండ్ర వినోద్ రావు విజయం కోసం తాను ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చదువుకున్న మహారాజ్



కమల్ ఛత్తీస్గఢ్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడడంతో కీలకపాత్ర పోషించారు. మోడీ, అమిత్ షా తదితర నేతలకు ఆయన ప్రియ మిత్రుడు. మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని, ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని తనను ఆహ్వా నించడానికి వచ్చిన నేతలను, కార్యకర్తలను చూస్తే అర్థమయ్యింది ఆయన చెప్పారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి ఈ ప్రాంతాన్ని పాలించిన కాకతీయ వంశ వారసుడిగా తన వంతు కృషిచేస్తానని ఆయన తెలిపారు.

## తులం బంగారం తుస్సు మనే.. కళ్యాణ లక్ష్మీ బుస్సు మానే.

**ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి హామీలన్నీ అటకెక్కాయని, తులం బంగారం తుస్సు మనే..కళ్యాణ లక్ష్మీ బుస్సుమానే అని మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమాం వ్యాఖ్యానించారు. అభ్యర్థి నామా నాగేశ్వర రావు గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం నగరంలోని 52, 57, 53వ డివిజన్ గట్టయ్య సెంటర్, 43వ డివిజన్ రేవతి సెంటర్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాలు తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ ను సాధించారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో అన్ని సంక్షేమ పథకాలు గాల్లోకి వదిలిపెట్టారు అని ధ్వజమెత్తారు. అధికారంలో వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా నేటి వరకు పెంచుతామన్న పెన్షన్ పెంచలేదన్నారు. రూ.500 కే గ్యాస్ అన్నారు.. అయ్యిందా అని ప్రశ్నించారు. ఇచ్చిన




హామీలకే దిక్కులేదు brsఅధికారంలో ఉన్నపుడు అనేక మర్లు చెప్పా.. మీకు ఇష్టమైన సీరియల్ చూడాలంటే కరెంట్ రెప్పపాటున పోదు.. కానీ కాంగ్రెస్ వచ్చాకా మహిళలు ఇంట్లో చూడగలుగుతున్నారా చెప్పాలన్నారు. నాడు కేసీఆర్ ఉన్నపుడు పేద ఆడబిడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయితే ఆడబిడ్డ పుడితే రూ.13వేలు, మగ బిడ్డ పుడితే రూ.12 వేలు ఇచ్చారు.. కేసీఆర్ కిట్ ఇచ్చారు.. మరి ఇప్పుడు ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలన్నారు. నగరంలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ళ క్రింద నగరంలో వాటర్ ట్యాంకర్ లు గల గల తిరిగేవి.. brs అధికారంలోకి వచ్చిన నాటి నుండి త్రాగునీటి పై ప్రత్యేక ప్రణాళిక చేశామని చెప్పారు. అనతి కాలంలోనే వాటర్ ట్యాంకర్ లు సమూలంగా పారద్రోలి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లా ద్వారా త్రాగునీరు ఇచ్చిన ఘనత BRS ప్రభుత్వందే అన్నారు. గడచిన తొమ్మిది ఎండాకాలం లలో ఒక్క వేసవి లో కూడా త్రాగునీటి కొరత రాకుండా చూశామని, ఎన్నడూ వాటర్ ట్యాంకర్ లు నగరంలో సంచరించేవి కాదన్నారు.

# దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యం

- బీజేపీ, బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- చింతకాని రోడ్ షోలో మంత్రి పొంగులేటి
- దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం: భట్టి





**చింతకాని మే 6( ప్రజా జ్యోతి):** దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉండి దానిని కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా రామ్ సహాయం రఘురాం రెడ్డి గారిని గెలిపించేందుకు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడుతూ దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం చింతకానిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు.

**మాది పేదల ప్రభుత్వం: భట్టి**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా పరిపాలన సాగుతోందని, ముమ్మాటికీ తమది పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా తమ విధానాలు ఉంటున్నాయనీ చెప్పారు. బీజేపీ దేశ సంపదను దోచుకుంటో%శీ%దని తెలిపారు. నల్లధనం రప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రధాని.. ఇంతవరకు ఎందుకు ఆచరణలో చూపలేదని ప్రశ్నించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. తమ పాలనలో 65 లక్షల మందికి రైతుబంధు వేశామని చెప్పారు. కేసీఆర్ దద్దమ్మలు, సన్నాసులు.. అంటూ పెద్ద పదాలను ఉపయోగిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. ఒకప్పుడు జొన్న చెలతో.. బుడం దోసకాయలతో కనిపించిన భూములు ఇప్పుడు సస్యశ్యామలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయకులు రాయల నాగేశ్వరరావు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నా తొలి ఓటు రైతు బిడ్డ నామాకేతోటకూర సాయి నిఖిల

- రాజకీయాల్లో నామ లాంటి నాయకుడు ఉండాలి
- సత్తా ఉన్న నాయకుడు నామ
- లా విద్యార్థి సాయి నిఖిల మనోగతం

**ఖమ్మం, మే 06 ప్రజా జ్యోతి:** ప్రజా నాయకులు... ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత... రైతుబిడ్డ... ఎంపీ నామ నాగేశ్వరరావు కే తన తొలి ఓటు వేసి తన మద్దతు తెలియజేస్తానని.. న్యాయవాద విద్యార్థి తోటకూరి సాయి నిఖిల అన్నారు. తొలి సారి ఓటు వేసే అవకాశం దక్కించుకున్న లా స్టూడెంట్ సాయి నిఖిల సోమవారం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును ఆయన స్వగృహంలో కలిసి ఆయనకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. రాజకీయాలలో నామ లాంటి వ్యక్తి ఉండాలని అమె అన్నారు. మూడోసారి పార్ల మెంట్‌లో నామ అడుగు పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అంద ుకోసమే టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వం ్రావుకు తన మద్దతు తెలియ జేస్తున్నానని ఆమె తెలిపారు. తెలంగాణా ప్రయోజనాలు, ఖమ్మం జిల్లా



ప్రయోజనాలు నెరవేర్చడం లో నామ కృషి అనిర్వచనీయమైందన్నారు. జిల్లా సమస్యలపై పార్లమెంట్ లో మాట్లాడే ధైర్యం, సత్తా ఉన్న నాయకుడు నామ అని అన్నారు. నామ లాంటి ఉత్తమ పార్లమెంటేరియన్ పార్లమెంట్ లో ఉంటేనే జిల్లా ప్రజలకు గౌరవమని చెప్పారు. నామతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాలువాతో నామను సన్మానించి, అభిమానం చాటుకున్నారు సాయి నిఖిల... ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గొల్లపూడి రామారావు,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## బస్తర్ మహారాజుకు ఖమ్మం బీజేపీ నేతల ఘన స్వాగతం



**ఖమ్మం మే 6 ప్రజా జ్యోతి:** ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ కు జిల్లా బీజేపీ నేతలు సోమవారం రాత్రి ఘన స్వాగతం పలికారు. ఒక ప్రైవేటు విడిదిలో బసచేసిన మహారాజు ను జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ నేతృత్వంలోని నేతల బృందం మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించింది. బీజేపీ విజయం కోసం బిజీ షెడ్యూల్ లోనూ ఖమ్మం వచ్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తన ఆత్మీయ మిత్రుడు, సేవా తత్పరుడు అయిన వినోద్ రావు విజయం కోసం శ్రమిస్తున్నందుకు మహారాజు వారిని అభినందించారు. మహారాజును సత్కరించిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రాష్ట్ర మహిళా మోర్చ లీగల్ సెల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, ఖమ్మం పట్టణ మండల అధ్యక్షులు, కుమిలి శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ గుప్త, BJYM జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల భద్రం, పట్టణ ప్రధాన కార్యదర్శులు దీకొండ శ్యామ్ సుందర్, అంకతి పాపారావు, శాసనాల సాయిరాం, బోయినపల్లి సురేష్. తదితరులు ఉన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**వైరా, మే 06 ( ప్రజా జ్యోతి ):** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో అన్ని జాగ్రత్తగా తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి సోమవారం పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. ఖమ్మం జిల్లాలో పోలింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాలు, మైక్రో పరిశీలకులు, పోలీస్, సెక్టార్ అధికారులు, ఎన్నికల వీధుల్లో ఉన్న ఇతర అధికారులు, సిబ్బంది, ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కాగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు శు క్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ లక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఆర్ఆర్ ను గెలిపించుకుందాం

**ఖమ్మం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**

**ఖమ్మం మే 6 ప్రజా జ్యోతి:** సిపిఐ కార్యాలయంలో మిత్రపక్షాల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు,ఖమ్మం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి ని గెలిపించుకుందాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడానికి కృషి చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం ఎలా కష్టపడ్డామో అదే విధంగా ఇప్పుడు కూడ కష్టపడి రఘు రాంరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, తూళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, శివ ప్రసాద్ మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రసాద్ రెడ్డి ప్రచారం


**తిరుమలాయపాలెం, మే 6, ప్రజా జ్యోతి :** ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపే లక్ష్యంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. మండల పరిధిలోని హైదర్ సాయిపేట జల్లేపల్లి పాతర్లపాడు పిండిప్రోలు గ్రామాలలో రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు పరిపాలించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి ఏమీ చేయలేదని ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలు ఆర్థిక అభివృద్ధి చెందారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆర్గ్యారంటీల అమల్లో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ గాని అన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, ఎంపిపి బోడ మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివ రామకృష్ణ, రామ సహాయం నరేష్ రెడ్డి, రామ సహాయం మాధవి రెడ్డి, రామ సాయం అరవింద్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, గోళ్ళ లింగయ్య, మందడి ఇజ్రాయిల్, ఉన్నం రాజశేఖర్, పోట్ల కిరణ్, మట్ట సుధాకర్, మిర్యాల విక్రం రెడ్డి, ఎం ఎం సుధాకర్ రెడ్డి, మద్దినేని మధుసూదన్, తాటికొండ కిరణ్, బానోత్ సిమ్లా నాయక్, బానోత్ కోటి, భూక్య కోటయ్య, షేక్ ఖాదర్, షేక్ కళామీ, సిపిఎం నాయకులు దొండేటి ఆనందరావు, దూదిమెట్ల వెంకట్, మెట్టు రవి, చామకూరి శ్రీనివాస్, రావూరి యాకయ్య, జడల నగేష్, చీకటి శ్రీనివాస్, రామ సాయం వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# తులం బంగారం తుస్సు మనే.. కళ్యాణ లక్ష్మీ బుస్సు మానే

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం : ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వైరా, మే 06 (ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా వైరా మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన గరికపాడు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ఐలూరు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు పలువురు మండల నాయ ఃకులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైరా మండలం దాచాపురం గ్రామంలో ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ నాయ ఃకత్వంలో గరికపాడు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఐలూరి కృష్ణారెడ్డి దాచాపురం గరికపాడు మాజీ సర్పంచ్‌లు పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ , పువ్వా ళ్ల దుర్గాప్రసాద్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని తెలిపారు. గత పది సంవ త్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తెచ్చారని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలపై 7 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ పేదలకు ఇండ్లు పలు సంక్షేమ పథకాలు పార్లమెంట్ ఎన్నికల అయిన వెంటనే అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అయోధ్య రామమందిరం పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ప్రధాని మోడీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిందని విమర్శించారు. దీనివలన దేశం అప్పుల ఊగులోకి కూరుకుపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ నాగేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, రాంపూడి రోశయ్య, కట్ల రంగారావు, షీలా వెంకట నర్సిరెడ్డి, దాసరి డానియల్, శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, పొదిలి హరినాథ్, పల్లపు కొండలు, మట్టూర్ కృష్ణారావు, శీలం వెంకటరామిరెడ్డి, అశోక్, గుగులోతు రాము, కట్ల నాగరాజు, చింతనిపు మాధవరావు, శీలం నాగిరెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు తిరుమల్ రావు, గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడ్డి, దాచాపురం మాజీ సర్పంచ్ వేల్పుల జయరాజు, వైస్ సర్పంచ్ గూడూరు రామసేసారెడ్డి, గరికపాడు మాజీ సర్పంచ్ ఎలీష, సొసైటీ డైరెక్టర్ గోసురాధాకృష్ణ, వేల్పుల భరత్ ఏమి రెడ్డి, పిచ్చి రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.